వేగుచుక్క

సీడిత ప్రజల గొంతుక...


TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 22 అక్టోబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 108

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



స్టాక్ మార్కెట్లలో బేర్ రచ్చ కంటిన్యూ..



2లో..

తెలంగాణలో మద్యం అమ్మకాల జోరు..

19 రోజుల్లోనే రూ.2,054 కోట్లు

గత ఏడాదితో పోలిస్తే 37.02 శాతం వృద్ధి

బీర్ల అమ్మకాల్లో 41 శాతానికి పైగా పెరుగుదల

30.37 లక్షల కేసులకు చేరిన బీర్ల విక్రయాలు

IMFL అమ్మకాలు 18.38 లక్షల కేసులకు పెరుగుదల

అక్టోబర్ 19న రూ.303.40 కోట్ల విక్రయాలు



2లో..

బలపరీక్ష పెడితే తృణమూల్

ఎమ్మెల్యేల మద్దతూ మాకే..

బెంగాల్ సీఎం సువేందు సంచలన వ్యాఖ్యలు

బలపరీక్ష పెడితే తమకు 275 మంది ఎమ్మెల్యేల మద్దతు లభిస్తుందన్న సువేందు అధికారి

టీఎంసీ నుంచి గెలిచిన 64 మంది ఎమ్మెల్యేలు బీజేపీకి మద్దతిస్తారని ధీమా

ప్రజలు ఎన్నుకున్న 'సనాతన' ప్రభుత్వం తమదని వ్యాఖ్య

భవానీపూర్‌లో మాజీ సీఎం మమతపై తన గెలుపును ప్రస్తావించిన అధికారి

49 ఏళ్ల వామపక్ష, టీఎంసీ పాలన సమస్యలను పరిష్కరిస్తున్నామన్న సీఎం

తెలంగాణకు బీసీ సీఎం..

కానీ ఇప్పుడే కాదు

బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్

రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య



2లో..

తిరుగుబాటు కోసమే వియత్నాంకు రాహుల్ గాంధీ..

- బీజేపీ ఎంపీ సంచలన ఆరోపణలు
- ప్రభుత్వాన్ని మార్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయన్న సంబిత్ పాత్ర
- నవంబర్ 1న భారీ నిరసనలకు సిద్ధమవుతున్నాయని ఆరోపణ
- సంజయ్ రౌత్ వ్యాఖ్యలపైనా బీజేపీ నేత అభ్యంతరం



4

సీజేపీ నేతలకు బెయిల్

- వారం రోజుల తర్వాత తీహార్ జైలు నుంచి విడుదల
- ఒక్కొక్కరికి రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో బెయిల్
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోమని కోర్టుకు హామీ



4




అమరుల త్యాగాలతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలు

- పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యం
- కొత్త తరహా నేరాలను ఎదుర్కొనేందుకు నైపుణ్యాలు పెంచుకోవాలి
- నిజాయతీగా సేవ చేయడమే అమరులకు నిజమైన నివాళి
- డీజీపీ ఆనంద్

హైదరాబాద్, అక్టోబర్ 21:

ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని డిజిపి సి.వి. ఆనంద్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తీవ్రవాదం, నక్సలిజం, మావోయిజం, ఇతర అసాంఘిక శక్తులను ఎదుర్కొనే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళులర్పించి,

మిగతా 2వ పేజీలో..



మైసూరు దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

- కర్ణాటక సీఎం డీకే ఆహ్వానం
- చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి

2



పోలీస్ అమరుల కుటుంబాలకు అండ

- పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యం
- 2028లోగా శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం
- ఎన్నడూ లేని విధంగా 112మంది డీఎస్పీలను నియమించాం
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం రేవంత్

2

ముగిసిన దసరా సెలవులు

హైదరాబాద్ బాట పట్టిన జనం

- పంతంగి, రాయగిరి టోల్‌ప్లాజాల వద్ద భారీగా వాహనాల రద్దీ
- చౌటుప్పల్ సమీపంలో 2–3 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
- గురువారం నుంచి పునఃప్రారంభం కానున్న విద్యాసంస్థలు, కార్యాలయాలు

2





ఎస్‌బీఐ ఖాతాలపై సైబర్ దాడి

- డార్క్‌వెబ్‌లోకి 3,897 మంది కస్టమర్ల వివరాలు
- ధ్రువీకరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- దర్యాప్తునకు థర్డ్ పార్టీ సైబర్ ఏజెన్సీ నియామకం

హైదరాబాద్, అక్టోబర్ 21 :

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) సైబర్ దాడికి గురైంది. హ్యాకర్ల దాడి కారణంగా 3,897 మంది వినియోగదారులకు సంబంధించిన వ్యక్తిగత డేటా బహిర్గతమై డార్క్ వెబ్‌లోకి వెళ్లినట్లు ఎస్బీఐ అధికారికంగా ధ్రువీకరించింది. ఈ డేటా లీక్‌లో కస్టమర్ల పేర్లు, లింగం,

మిగతా 2వ పేజీలో..

ప్రతీ నీటి చుక్కను ఒడిసిపట్టాలి

- రామప్ప చెరువులో 29 అడుగుల నిల్వ
- ఉపాధి హామీ పనులతో నీటి సంరక్షణ నిర్మాణాలు చేపట్టాలి
- గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

ములుగు, అక్టోబర్ 21 :

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ఆరు

మిగతా 2వ పేజీలో..







పోలీస్ అమరుల కుటుంబాలకు అండ

హైదరాబాద్, అక్టోబర్ 21 :

ఈ రోజు మనందరికీ ఎంతో భావోద్వేగమైన రోజు.. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరులను స్మరించుకునే రోజు అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. అమరులకు నివాళులర్పిస్తూ అమరుల కుటుంబం ఒంటరి కాదు.. వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణలో వారి త్యాగాలను మరువ లేమన్నారు. ఈ ఏడాది 155మంది పోలీసులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా గోషామహల్ పోలీస్ స్టేడియంలో బుధవారం జరిగిన పోలీస్ స్మారక పరేడ్ కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యమని, అందుకే పోలీస్ శాఖకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని తెలిపారు. 2028లోగా పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112మంది డీఎస్పీలను నియమించామని, ట్రాన్స్‌జెండర్స్‌ను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించి వారి ఆత్మ గౌరవాన్ని పెంచామని తెలిపారు. గతంలో విధి నిర్వహణలో వీరమరణం పొందిన కానిస్టేబుళ్ల కు రూ.40 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఉంటే దానిని ఏకంగా రూ.కోటికి పెంచామని, హెడ్ కానిస్టే బుళ్ళు, ఏఎసఐ లకు గతంలో రూ.45 లక్షలు గా ఉన్న పరిహారాన్ని రూ.కోటికి పెంచామని, ఎసఐలకు రూ.45 లక్షలు, ఇన్‌స్పెక్టర్లకు రూ.50 లక్షలు ఉంటే దీనిని రూ.1.25 కోట్లుకు పెంచామని, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులకు రూ.50 లక్షలు ఉంటే తాము రూ.1.50 కోట్లకు, ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు రూ.కోటి పరిహారం ఉంటే దానిని రూ.2 కోట్లకు పెంచామని వివరించారు. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు.. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం అని అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించి హోమ్ గార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు వారి పిల్లలకు ఇందులో అవకాశం కల్పించామన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయే హోంగార్డుల కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నామని, ఈ ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నానని చెప్పారు.

కాలంతోపాటు నేర స్వభావం మారుతోంది

కాలంతోపాటు నేర స్వభావం కూడా మారుతోందని, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖను ఆధునీకరించాలని నిర్ణయించామని సీఎం చెప్పారు. ఆధునిక సాంకేతికతను వినియోగించాలని నిర్ణయించామంటూ సాంకేతికత ఎంత పెరిగినా పోలీసుల మానవీయ దృక్పథం మారకూడదని స్పష్టం చేశారు. డ్రగ్స్, గంజాయి వ్యాప్తి అత్యంత ప్రమాదకరమంటూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడాలన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ ఫోర్స్ పనితీరును, డీజీపీని అభినందిస్తున్నానన్నారు. కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపేందుకు టీజీ నేఫ్‌ను తీసుకొచ్చామని, షీ టీమ్స్ సేవలను కొనసాగిస్తూ మహిళల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

మహిళలకు అండగా ఉండేందుకు 'స్టాండ్ విత్ హర్'

మహిళలకు అండగా నిలిచే సామాజిక బాధ్యతను పెంచడానికి స్టాండ్ విత్ హర్ కార్యక్రమాన్ని ఈ ఏడాది మార్చిలో ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళలు, పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ రక్షణ అందించడానికి ఏప్రిల్‌లో స్పందన తక్షణ రక్షణ బృందాలను ప్రారంభించామన్నారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో పోలీసులు మరింత సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. బాధితులకు న్యాయం అందించడంలో జాప్యం జరగకూడదన్నారు. మహిళల భద్రత కేవలం పోలీసు శాఖ బాధ్యతే కాదు.. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. చివరగా పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా ఒక మాట చెప్పాలనుకుంటున్నా.. మీరు కోల్పోయిన వ్యక్తిని ఎవరూ తిరిగి తీసుకురాలేరు.. మీ కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ పూర్తిగా భర్తీ చేయలేరు.. కానీ మీ బాధలో మీరు ఒంటరివారు కాదు.. మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది.. పోలీసు శాఖ అండగా ఉంటుంది.. తెలంగాణ సమాజం అండగా ఉంటుంది.. అని హామీ ఇచ్చారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి అధికారి, ప్రతి సిబ్బందికి ఒక మాట చెప్పాలనుకుంటున్నా.. మీ క్రమశిక్షణే మీ బలం.. మీ నిజాయతీయే మీ గౌరవం.. ప్రజలకు మీరు అందించే భరోసాయే మీకు లభించే గొప్ప గుర్తింపు.. ప్రజల భద్రతకు మీరు అండగా నిలవండి.. మీ సంక్షేమానికి, మీ కుటుంబాల భవిష్యత్తుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది.. అమరుల త్యాగాలను గౌరవిద్దాం.. వారి ఆశయాలను కొనసాగిద్దాం. శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.



తెలంగాణలో మద్యం అమ్మకాల జోరు.. 19 రోజుల్లోనే రూ.2,054 కోట్లు

తెలంగాణలో దసరా పండుగ సీజన్‌లో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. అక్టోబర్ 1 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.2,054.51 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే విక్రయాలు 37.02 శాతం పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ గణాంకాలు వెల్లడించాయి. పండుగ వేళ బీర్లకు డిమాండ్ గణనీయంగా పెరగడం ఈసారి ప్రత్యేకంగా కనిపించింది.ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ (IMFL)తో పోలిస్తే బీర్ల విక్రయాలు వేగంగా పెరిగాయి. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 19 వరకు 21.55 లక్షల కేసుల బీర్లు అమ్ముడవగా, ఈ ఏడాది ఆ సంఖ్య 30.37 లక్షల కేసులకు చేరింది. దీంతో బీర్ల అమ్మకాల్లో 41 శాతానికి పైగా వృద్ధి నమోదైంది. ఇక IMFL విక్రయాలు గత ఏడాది 14.16 లక్షల కేసులుగా ఉండగా, ఈసారి 18.38 లక్షల కేసులకు పెరిగాయి.అక్టోబర్ 19న రాష్ట్రంలో ఒక్కరోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. పండుగ సీజన్ ప్రారంభంలో అమ్మకాలు నెమ్మదిగా సాగినా, రెండో వారం నుంచి వేగం పుంజుకున్నాయి. అక్టోబర్ 16 నాటికి మొత్తం విక్రయాల విలువ రూ.1,527.85 కోట్లుగా ఉండగా, మరో మూడు రోజుల్లోనే రూ.2,000 కోట్ల మార్కును దాటింది. అక్టోబర్ 19 వరకు నమోదైన గణాంకాల ఆధారంగానే ఈ వివరాలను ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.





మైసూరు దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

హైసూరు, అక్టోబర్ 21 :

చారిత్రక మైసూరు దసరా ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం జంబూ సవారిలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఈ ఊరేగింపులో పాల్గొన్నాయి. రంగురంగుల వస్త్రధారణలు, సంప్రదాయ నృత్యాలు, కళాకారుల ప్రదర్శనలు, అలంకరించిన ఏనుగులు ఈ వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. కర్నాటక నాడ హబ్బ (రాష్ట్ర పండుగ) ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి. కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.కేరళం ముఖ్యమంత్రి పీడీ సతీశన్‌తోపాటు ఎంతోమంది దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులతో కలిసి ఉత్సవాలను వీక్షించారు. మైసూరు రాజభవనం ముందు నిర్వహించిన ఈ దసరా వేడుకల్లో పాల్గొనడానికి ముందు ముఖ్యమంత్రి మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించారు.

తెలంగాణకు బీసీ సీఎం.. కానీ ఇప్పుడే కాదు: మహేశ్ గౌడ్



తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు.బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని, రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు లేదని అన్నారు.

ముగిసిన దసరా సెలవులు హైదరాబాద్ బాట పట్టిన జనం

హైదరాబాద్, అక్టోబరు 21:

దసరా పండుగ సెలవులు ముగియడంతో నగరవాసులు తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. పల్లెల్లో పండుగ వేడుకలను ముగించుకుని నగరబాట పట్టడంతో ప్రధాన రహదారులపై వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. గురువారం నుంచి పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు తిరిగి ప్రారంభం కానుండటంతో పెద్ద సంఖ్యలో ప్రజలు నగరానికి తరలివస్తున్నారు. ఫలితంగా శివారు ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వాహనాలతో కిక్కిరిసిన జాతీయ రహదారులు

విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్65), వరంగల్-హైదరాబాద్ మార్గం (ఎన్‌హెచ్163)పై వాహనాలు బారులు తీరాయి. బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలు భారీగా తరలిరావడంతో టోల్‌ప్లాజాల వద్ద రద్దీ తీవ్రరూపం దాల్చింది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా, బీబీనగర్ సమీపంలోని రాయగిరి, గూడూరు టోల్‌గేట్ల వద్ద వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోయాయి. చౌటుప్పల్ పరిసరాల్లో సుమారు రెండు నుంచి మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నెమ్మదిగా కదలడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

వాహనాల రద్దీ పెరగడంతో పోలీసు, రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని కీలక కూడళ్ల వద్ద ప్రత్యేక బృందాలను మోహరించారు. చౌటుప్పల్ వద్ద రద్దీని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాల్లోకి వాహనాలను మళ్లిస్తున్నారు. వరంగల్, విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాలు ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) మీదుగా సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. టోల్‌ప్లాజాల వద్ద వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ఫాస్ట్‌ట్యాగ్ స్కానర్లను ముందుగానే తనిఖీ చేశారు. అదనపు సిబ్బందితో హ్యాండ్‌హెల్డ్ యంత్రాల ద్వారా టోల్ రుసుము వసూళ్లను వేగవంతం చేస్తున్నారు. అంబులెన్సులు, ఇతర అత్యవసర వాహనాల కోసం ప్రత్యేక లేన్లను ఏర్పాటు చేశారు.

బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలోనూ రద్దీ

మరోవైపు ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లతో పాటు సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ పెరిగింది. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు సైతం ప్రయాణికులతో నిండిపోయి నగరానికి చేరుకుంటున్నాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా వాహనాల రాక మరింత పెరిగే అవకాశం ఉండటంతో పోలీసులు ప్రధాన రహదారులపై గస్తీని ముమ్మరం చేశారు.





వైభవంగా దుర్గామాత నిమజ్జనాలు

హైదరాబాద్, అక్టోబర్ 21:

నగరంలో దుర్గామాత శరన్నవరాత్రి వేడుకల ముగింపు సందర్భంగా అమ్మవారి విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కోలాహలంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాల్లోని ప్రధాన మార్గాల్లో భారీ ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉండటంతో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. వాహనాల రాక పోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పలు మార్గాల్లో ట్రాఫిక్ ను దారి మళ్లిస్తున్నారు.

ముఖ్యమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు

పీపుల్స్ ప్లాజా, గార్డెన్ పాయింట్, జలవిహార్, సంజీవయ్య పార్క్, జేబీ పాండ్స్ వద్ద నిమజ్జనాలకు ఏర్పాట్లు చేశారు. ఖైరతాబాద్ రూట్: పంజాగుట్ట, రాజ్భవన్ వైపు నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్కు వచ్చే వాహనాలను ఇతర మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. వి.వి విగ్రహం వద్ద ట్రాఫిక్ ను నిరంకారి జంక్షన్ వైపు పంపిస్తున్నారు. ఇక్బాల్ మినార్ వైపు సాధారణ వాహనాలకు ప్రవేశం లేదు. కేవలం నిమజ్జనానికి వచ్చే వాహనాలకు మాత్రమే అనుమతిస్తున్నారు. పాత పోలీస్ స్టేషన్ సైఫాబాద్ వద్ద వాహనాలను రవీంద్ర భారతి, మాసాబ్‌ట్యాంక్ వైపు మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్ బడా గణేశ్ లేన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వాహనాలు నిలిపివేశారు. అప్పర్ ట్యాంక్ బండ్ నుంచి వచ్చే వాహనాలను లిబర్టీ వైపు మళ్లిస్తుండగా లిబర్టీ నుంచి సెక్రటేరియట్ జంక్షన్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి లేదు. నల్లగుట్ట బ్రిడ్జ్, పీవీ మార్గ్ నుంచి వచ్చే ట్రాఫిక్ను మినిస్టర్ రోడ్డు వైపు మళ్లిస్తున్నారు. రాణిగంజ్, మినిస్టర్ రోడ్డు నుంచి నెక్లెస్ రోడ్డు వైపు వెళ్లే వారికి ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు.

ప్రయాణికులకు పోలీసుల విజ్ఞప్తి

నిమజ్జన ప్రాంతాల పరిసరాల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం. ఉన్నందున, నగర ప్రజలు, వాహదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. అవసరమైన వారు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవా లని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించి నిబంధనలు పాటించాలని కోరారు.

ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం



కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరోపించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు.నిరసనల ముసుగులో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అశాంతి సృష్టించేందుకు విదేశీ నిధులు కూడా వస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓటర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు.ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లక్ష్మణ్ ప్రకటించారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులు-విద్యావంతులతో చర్చాగోష్ఠులు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కుల విషయంలో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో ఎన్నికల ప్రక్రియ, ప్రతిపక్షాల నిరసనలపై రాజకీయ వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లక్ష్మణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, ఎన్నికల సమగ్రత గురించిన ఆందోళనలను తెలియజేయడానికే తమ చర్యలని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి









సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్, సీ.పీ

అమరుల కుటుంబాలకు అండగా నిలుస్తాం

కారుణ్య నియామకాల ప్రక్రియ వేగవంతానికి కృషి

విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు

వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 21

: శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో పోలీసులు అనునిత్యం నిమగ్నం అయి ఉంటారని అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని అన్నారు. ఈ నేపథ్యంలోనే గత సంవత్సరం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రమోద్ కుమార్ అనే సీసీఎస్ కానిస్టేబుల్ వీర మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. ముంబైలో తీవ్రవాదులు దాడి చేసిన సమయంలో వారిని ఎదుర్కొనేందుకు కానిస్టేబుల్ తుకారాం చూపిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ కనుగొని వారిని తల్లిదండ్రుల చెంతకు చేర్చడం, మహిళకు భద్రత కల్పించడం, అన్ని వర్గాల వారికి భరోసాగా నిలవడం వంటి విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇందులో భాగంగానే కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు.

పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ,

ఈ ఏడాది దేశవ్యాప్తంగా 154 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 21 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇప్పటికే 11 మందికి ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని, మిగతా పది కుటుంబాలకు వారు కోరిన మేరకు కామారెడ్డి, మాక్లూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థలాలు కేటాయించేలా రెవెన్యూ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. అమరులైన పోలీసుల ప్రతి కుటుంబానికి స్థలం లభించే వరకు పట్టుదలతో పర్యవేక్షిస్తామని అన్నారు. అమరుల కుటుంబాలు తమ సాధకబాధకాలు తెలియజేసేందుకు వరుసలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక అధికారిని నియమిస్తామని తెలిపారు. అంతేకాకుండా స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు అమరుల కుటుంబాలను స్వయంగా కలిసి వారి అవసరాలను గుర్తిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ఏ.సి.పి (ఎ.ఆర్) కృష్ణ, నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , సిసిఎస్ , ట్రాఫిక్, సి.టి.సి ఏసీపీలు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ , సీఐలు, ఎస్.ఐలు , పోలీసు సిబ్బంది , అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఏఐ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

ప్రసార నిబంధనలను ఉల్లంఘించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వార్తల రూపకల్పన, గ్రాఫిక్స్, వర్చువల్ న్యూస్ ప్రెజెంటేషన్లలో ఏఐను సహాయక సాధనంగా మాత్రమే ఉపయోగించాలని మంత్రిత్వ శాఖ తెలిపింది. సాంకేతికత వినియోగం వల్ల వార్తల కచ్చితత్వం, విశ్వసనీయతకు భంగం కలగకూడదని పేర్కొంది. కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్స్ చట్టం 1995, నిబంధనలు 1994 కింద అమల్లో ఉన్న ప్రోగ్రామ్ కోడ్‌ను కొన్ని ఛానళ్లు ఉల్లంఘిస్తున్నట్లు గుర్తుచేసింది. నిబంధనలకు విరుద్ధంగా ప్రసారాలు కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఒకే తరహా వార్తలు, దృశ్యాలు పలు ఛానళ్లలో పదేపదే ప్రసారమవుతున్న తీరుపై అంతర్‌శాఖల కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. టీవీ కార్యక్రమాల్లో అభ్యంతరకరమైన భాష, అనుచిత ప్రవర్తనను సాధారణమైనవిగా చిత్రీకరించకూడదని సూచించింది.

చర్చా కార్యక్రమాలకు ప్యానెలిస్టులను ఎంపిక చేసే విషయంలోనూ అప్రమత్తత అవసరమని కేంద్రం పేర్కొంది. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా, సమాజంలో ఉద్రిక్తతలు పెంచేలా వ్యాఖ్యలు చేయడానికి అవకాశం ఇవ్వకూడదని తెలిపింది. అలాంటి వ్యాఖ్యలు చోటుచేసుకుంటే వాటిని మ్యూట్ చేయడం, హెచ్చరికలు జారీ చేయడం, డిస్‌క్లెయిమర్లు ప్రదర్శించడం లేదా అవసరమైతే ప్రసారాన్ని నిలిపివేయడం వంటి చర్యలు తీసుకోవాలని ఛానళ్లకు సూచించింది.



వకుళాభరణానికి గవర్నర్ ప్రశంసలు

- **పుస్తకాలను స్వీకరించిన గవర్నర్. ఆత్మీయ చర్చ**
- **రచనా వ్యాపకాన్ని కొనసాగించాలని సూచన**

హైదరాబాద్, అక్టోబర్ 21:

బీసీ కమిషన్ మాజీ చైర్మన్, రచయిత డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు రచనా కృషిని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభినందించారు. ఈ వ్యాపకాన్ని కొనసాగించాలని సూచించారు. లోక్ భవన్ లో గవర్నర్ ను డాక్టర్ వకుళాభరణం తన సతీమణి సుధాశ్రీతో బుధవారం ప్రత్యేకంగా కలిశారు. విజయదశమి సందర్భంగా జమ్మి ఆకులు అందజేసి,పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నర్ శాలువాతో సత్కరించి, జ్ఞాపికను సమర్పించారు. తాను రచించిన 'సామాజిక న్యాయం ఆర్థిక సమానత్వంఅభివృద్ధి దిశగా జీఎస్టీ', 'శ్రీ నరేంద్ర మోదీ: భారత్ ను విశ్వ వేదికపై నిలిపిన మహానాయకుడు', 'అంత్యోదయం నుంచి వికసిత్ భారత్', 'మోడీ వాణి: సేవ సంకల్పం, వికసిత భారత్' పుస్తకాలను అందజేశారు. గవర్నర్ ఈ పుస్తకాలను స్వీకరించి వాటిలోని అంశాలపై ఆసక్తిగా చర్చించారు. వకుళాభరణం దంపతులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి వ్యక్తిగత, కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీసీ కమిషన్ చైర్మన్ గా, సభ్యుడిగా వకుళాభరణం నిర్వర్తించిన బాధ్యతలు, చేపట్టిన కార్యక్రమాల గురించి అడిగి ఆయన పంచుకున్న అనుభవాలను శ్రద్ధగా విన్నారు. ఈ భేటీలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎం.దానకిషోర్ కూడా పాల్గొన్నారు. గవర్నర్ ఆప్యాయత, అభినందనలు తన రచనా వ్యాసంగానికి మరింత ప్రోత్సాహాన్నిచ్చాయని వకుళాభరణం తెలిపారు.

సత్యశోధక్ " పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



గత స్మృతులు పంచుకున్న 2012-13 ఎస్ఎస్ సి విద్యార్థులు.

పాఠశాల విద్య, క్రమశిక్షణ, విలువలే విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు

ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య.

వేగుచుక్క న్యూస్, సిరికొండ:

సత్యశోధక్ పాఠశాలలో 2012-13 విద్యా సంవత్సరంలో పదో తరగతి (ఎస్.ఎస్.సి.) పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం సిరికొండలోని ఎం.ఎన్. ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆహ్వానించి, వారి సమక్షంలో వేడుకను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. సుమారు 13 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకోవడంతో పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, పాత స్నేహాలను గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. విద్యార్థి దశలో కలిసి చదువుకున్న మిత్రులు నేడు వివిధ రంగాల్లో స్థిరపడి, తమ జీవిత ప్రయాణంలోని అనుభవాలను పరస్పరం పంచుకోవడం ఈ సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ,

2012-13 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులను ఇన్ని సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకోవడం ఎంతో ఆనందంగా, మరపురాని అనుభూతిగా ఉందని పేర్కొన్నారు. పాఠశాలలో నేర్చుకున్న విద్య, క్రమశిక్షణ, విలువలే విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులని అన్నారు. పాఠశాల యూనిఫాం విడిచిపెట్టి, జీవితంలో ఒక్కొక్కరు ఒక్కో రంగంలో ఎదిగినా, పాఠశాలతో, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధం మాత్రం ఎప్పటికీ చెరిగిపోదని భావోద్వేగంగా వివరించారు.

పాఠశాల జీవితంలోని స్నేహాలు, ఆత్మీయతలు, మధుర స్మృతులు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. 13 ఏళ్ల జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాలు, విజయాలు, కష్టసుఖాలను ఒకరితో ఒకరు పంచుకోవడం ద్వారా పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాలు మరింత బలపడతాయని, పాఠశాల దశలో ఏర్పడే స్వార్థరహిత స్నేహం ఎంతో విలువైనదని, అలాంటి అనుబంధాలను జీవితాంతం కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్యతో పాటు పదో తరగతి బోధించిన ఉపాధ్యాయులు గంగారెడ్డి, సంతోష్ రెడ్డి, లింగం, నరేందర్, మైఖేల్, ప్రసాద్, అరుణ, సుజాతలను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు సైతం తమ పూర్వ విద్యార్థులను తిరిగి కలుసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, వారంతా జీవితంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

వారాహీ మాత సేవలో ఎమ్మెల్యే ధన్‌పాల్

వైభవంగా తొమ్మిదో రోజు నవరాత్రి ఉత్సవాలు

విశేష పూజలు, హోమంలో పాల్గొన్న ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

ఆలయ ధర్మకర్త మాంచాల జ్ఞానేందర్ గుప్త ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:

నగరంలోని అమ్మవెంచర్‌లో కొలువుదీరిన శ్రీ వారాహీ క్షేత్రంలో తొమ్మిదో రోజు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాలిలి ఉత్సవాలకు హాజరై అమ్మవారిని



దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది.ఆలయ ధర్మకర్త మాంచాల జ్ఞానేందర్ గుప్త ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అభిషేకాలు, విశేష పూజలు, అష్టోత్తర పూజలు, వారాహీ మూలమంత్ర హవనం నిర్వహిస్తున్నారు. కుటుంబసమేతంగా తరలివస్తున్న భక్తులు అమ్మవారి సేవల్లో పాల్గొంటున్నారు. పల్లకి సేవ, మంగళహారతి కార్యక్రమాలతో క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.ఈ సందర్భంగా మాంచాల జ్ఞానేందర్ గుప్త మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజూ సాయంత్రం 7:30 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు అష్టోత్తర పూజలు, పల్లకి సేవ, హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారాహీ మాత కృపాకటాక్షాలు పొందాలని కోరారు.ఆలయ ప్రధాన అర్చకులు పశుపతినాథ్ శర్మ ఏలేటి, అర్చకులు మహేష్ శర్మ, ఉమేష్ పంతులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక హోమం జరిపారు. అనంతరం పల్లకి సేవ, మంగళహారతి నిర్వహించారు. భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.



వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...



సీజేపీ నేతలకు బెయిల్

- వారం రోజుల తర్వాత తీహార్ జైలు నుంచి విడుదల
- ఒక్కొక్కరికి రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో బెయిల్
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించబోమని కోర్టుకు హామీ
- విచారణ తేదీల్లో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశం

దిల్లీ, అక్టోబరు 21:

జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన కేసులో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలకు దిల్లీలోని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (ఎస్ఈఎం) కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అక్టోబరు 13న నిరసనలపై అంక్షలు అమల్లో ఉన్నప్పటికీ ఆందోళన నిర్వహించడంతో దిల్లీ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టు జ్యుడీషియల్ కస్టడీకి పంపడంతో వారం రోజులపాటు తీహార్ జైలులో ఉన్న వారు తాజాగా విడుదలయ్యారు.

బెయిల్‌కు కలిన నిబంధనలు

సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలు ఒక్కొక్కరు రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతోపాటు పూచీదారులను సమర్పించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడబోమని, ప్రశాంత వాతావరణాన్ని కాపాడుతామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. జంతర్ మంతర్ వద్ద నిరసనలకు పిలుపునివ్వబోమని, ఆ ప్రాంతాన్ని అధికారికంగా మళ్లీ నిరసన స్థలంగా ప్రకటించే వరకు అక్కడ ఆందోళనల కోసం ప్రజలను సమీకరించబోమని స్పష్టం చేశారు.

భవిష్యత్తులో నిర్వహించే నిరసనలు, ప్రదర్శనలు రాజ్యాంగ పరిధిలోనే ఉంటాయని కోర్టుకు హామీ ఇచ్చారు. కేసుకు సంబంధించిన ప్రతి విచారణ తేదీన ఇద్దరూ న్యాయస్థానానికి హాజరుకావాలని కోర్టు ఆదేశించింది.

తిరుగుబాటు కోసమే వియత్నాంకు రాహుల్ గాంధీ.. బీజేపీ ఎంపీ సంచలన ఆరోపణలు

- ప్రభుత్వాన్ని మార్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయన్న సంబిత్ పాత్ర

న్యూదిల్లీ, అక్టోబరు 21:

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వెనుక దేశంలో తిరుగుబాటు సృష్టించే కుట్ర దాగి ఉందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సంచలన ఆరోపణలు చేశారు. రాహుల్‌ను ఉపయోగించుకునే కుట్ర జరుగుతోందని, విదేశాల్లో ఆయన జార్జ్ సోరోస్ కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అయితే, ఇలాంటి ప్రయత్నాలకు దేశ ప్రజల మద్దతు లభించదని వ్యాఖ్యానించారు.

శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అల్బేనియా సుప్రీంకోర్టు భవనం తగలబడుతున్న చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారని సంబిత్ పాత్ర విమర్శించారు. భారత్‌లోనూ అలాంటి పరిస్థితులు రావాలని రౌత్ కోరుకుంటున్నారని ఆరో

దేశ శత్రువులను గుర్తించి ఓడించాలి మోదీ పిలుపు..

- 'దేశమే ప్రథమం' అంటూ ఐక్యతకు ఆహ్వానం
- సమాజాన్ని విభజించే, భారతీయ సంస్కృతిని ద్వేషించే వారే దేశ శత్రువులని వ్యాఖ్య
- విజయదశమి సందర్భంగా ఢిల్లీలో రావణ దహన కార్యక్రమంలో ప్రసంగం
- శ్రీరాముడి జీవితం సత్యం, ధర్మం, సంకల్పానికి ప్రతీక
- 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల సాధనకు సమష్టి కృషి అవసరం

న్యూదిల్లీ, అక్టోబరు 21:

దేశ గౌరవాన్ని దెబ్బతీసే శక్తులు, సమాజంలో విభేదాలు సృష్టించే వ్యక్తులు, భారతీయ సంస్కృతిని ద్వేషించే మనస్తత్వం కలిగిన వారిని దేశ శత్రువులుగా గుర్తించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అలాంటి శక్తులను ఎదుర్కొనేందుకు ప్రజలంతా ఐక్యంగా నిలవాలని, 'దేశమే ప్రథమం' అనే సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. విజయదశమి సందర్భంగా ఢిల్లీలోని ఐపీ ఎక్స్‌టెన్షన్‌లో నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

'సియావర్ రామచంద్ర కీ జై' అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ.. శ్రీరాముడి ఆదర్శాలు భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు. రావణుడిని సంహరించినందుకే కాకుండా, మానవాళికి విలువైన జీవన సందేశాలను అందించినందుకు శ్రీరాముడిని ఆరాధిస్తామని చెప్పారు. రాజ్యాధికారం లభిస్తుందన్న ఆనందమైనా, వనవాసానికి వెళ్లాల్సి వచ్చిందన్న బాధైనా ఆయనను ధర్మమార్గం నుంచి తప్పించలేకపోయాయని వివరించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా సత్యం, ధర్మాలనే శ్రీరాముడు అనుసరించారని గుర్తుచేశారు.

ప్రజా సంక్షేమమే రామరాజ్యం లక్ష్యం

వనవాసం ముగించుకుని అయోధ్యకు తిరిగి వచ్చిన శ్రీరాముడు నెలకొల్పిన రామరాజ్యం నేటికీ సుపరిపాలనకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రధాని అన్నారు. వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం, సమాన అవకాశాలు కల్పించడం, అధికారం ప్రజలను పాలించడానికి కాకుండా వారి సంక్షేమానికి ఉపయోగపడటమే రామరాజ్య లక్షణాలని వివరించారు. గోస్వామి తులసీదాస్ బోధనలను ప్రస్తావిస్తూ ప్రజలను



జనార్దనులుగా భావించాలని, 'నాగరిక దేవో భవః' అనే స్ఫూర్తితో పాలన సాగించాలని సూచించారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

సొంత సామర్థ్యంపై విశ్వాసం ఉండాలి

సంక్షోభాలు ఎంత తీవ్రమైనవైనా, సవాళ్లు ఎంత క్లిష్టంగా ఎదురైనా ఇతరులపై ఆధారపడకుండా సొంత సామర్థ్యాన్ని గుర్తించాలని మోదీ సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుని, సంకల్పాన్ని కార్యాచరణగా మార్చినప్పుడే లక్ష్యాలను చేరుకోగలమని చెప్పారు. సముద్రం అడ్డుగా ఉన్నా, లంక దూరంగా ఉన్నా శ్రీరాముడు వెనుకడుగు వేయలేదని గుర్తుచేశారు. ప్రజల సమష్టి శక్తిని కూడగట్టి, వనరులను సద్వినియోగం చేసుకుని అసాధ్యంగా కనిపించిన లక్ష్యాన్ని సాధించారని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, సామర్థ్యంపై నమ్మకం, దృఢ సంకల్పం విజయానికి కీలకమని వివరించారు.

దేశ ప్రయోజనాల కోసం రాజకీయ ఐక్యత

దేశం ముందు 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలు ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ, ప్రజాశక్తితో సంక్షేమాన్ని సాధించేందుకు సమష్టి కృషి అవసరమన్నారు. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో రాజకీయ పార్టీలన్నీ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ గౌరవాన్ని దెబ్బతీసే శక్తులను, సమాజాన్ని విభజించే ప్రయత్నాలను సమష్టిగా ఎదుర్కోవాలని సూచించారు. విజయదశమి సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ సంకల్పాన్ని పునరుద్ఘాటించాలని మోదీ కోరారు. భారతమాత శత్రువులను గుర్తించి ఓడించేందుకు 'రాష్ట్ర ప్రథమ్' (దేశమే ప్రథమం) అనే భావనతో ముందుకు సాగాలని అన్నారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రకటించిన 'రాముడి నుంచి రాష్ట్రం.. దేవుడి నుంచి దేశం' అనే సంకల్పాన్ని తప్పకుండా సాకారం చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోం

- యూఎన్ నిపుణుల వ్యాఖ్యలపై రూబియో స్పందన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనల అణచివేతపై యూఎన్ నిపుణుల ఆందోళన
- వారిని నిపుణులుగా కాకుండా భిన్నాభిప్రాయాలు కలిగిన వ్యక్తులుగా అభివర్ణించిన రూబియో
- ప్రజాస్వామ్యంలో నిరసనలు భాగమని వ్యాఖ్య
- శాంతియుత, హింసాత్మక ఆందోళనల మధ్య తేడా ఉందని స్పష్టీకరణ

వాషింగ్టన్, అక్టోబరు 21:

భారతదేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన నిరసనలపై ఐక్యరాజ్యసమితి నిపుణులు చేసిన వ్యాఖ్యలపై అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో స్పందించారు. వారిని ఐక్యరాజ్యసమితి నిపుణులుగా పరిగణించలేమని, భిన్నమైన అభిప్రాయాలు కలిగిన వ్యక్తులుగా మాత్రమే చూడాలని వ్యాఖ్యానించారు. ప్రజా నిరసనలు ప్రజాస్వామ్యంలో సహజమైన భాగమని పేర్కొన్నారు.

ఇటీవల భారత్‌లో నిరసనల నియంత్రణ తీరుపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని 20 మందికి పైగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల నిపుణులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో రూబియో వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిరసనకారుల పట్ల భారత ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఐక్యరాజ్యసమితి నిపుణులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ అంశంపై అమెరికా వైఖరిని రూబియో వెల్లడించారు.

భారత్ అంతర్గత రాజకీయాలపై వ్యాఖ్యానించను

భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోదని రూబియో స్పష్టం చేశారు. భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందని, ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొంటూ, ఆ దేశ దేశీయ రాజకీయాలపై తాను అభిప్రాయాలు వెల్లడించబోనని తెలిపారు. నిరసనల విషయంలో శాంతియుత ఆందోళనలకు, హింసాత్మక ఘటనలకు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉందని అన్నారు. యూరప్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను ప్రస్తావించిన రూబియో.. అమెరికాలోనూ ప్రతిరోజూ నిరసనలు జరుగుతుంటాయని గుర్తుచేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసనలకు స్థానం ఉన్నప్పటికీ, వాటి స్వరూపాన్ని బట్టి పరిస్థితులను అంచనా వేయాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమైంది.



నేటి తరానికి ఆదర్శం ఆ "స్నేహితులు.

"కాలం మారినా.. చదువులు పూర్తయి దశాబ్దాలు గడిచినా.. బాల్య స్నేహానికి మాత్రం ఎలాంటి హద్దులు ఉండవని నిరూపించారు నిజామాబాద్ నగరంలోని శ్రీ నూతన వైశ్య ఉన్నత పాఠశాల (మాణిక్య భవన్) 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు. పది కాదు, ఇరవై కాదు... 37 ఏళ్లుగా తమ స్నేహాన్ని ఎన్నడూ వీడకుండా నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎవరు, ఎక్కడ, ఏ ఊరిలో ఉద్యోగాలు, కుటుంబాలతో జీవిస్తున్న దసరా పండుగ తెల్లారి తాము చదువుకున్న పాఠశాలల్లో కలుసు కోవాలనే నిబంధన పెట్టుకొని, దానిని అందరూ పాటిస్తూ దసరా మరుసటి రోజు వారు అసలు పండుగ జరుపుకుంటున్నారు. వారి కుటుంబాల్లో ఎవరికి , ఏ ఆపద వచ్చినా సమష్టిగా అండగా నిలవడం జరుగుతుంది. ప్రతి ఏడాది లాగే దసరా పండుగను పురస్కరించుకొని బుధవారం తాము చదువుకున్న పాఠశాలలోనే బాల్య మిత్రుల ఆత్మీయ సమ్మేళనం 'హాలాయ్ బలాయ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ జిల్లాల్లో నివసిస్తున్న మిత్రులు సైతం తరలివచ్చి, చిన్ననాటి స్నేహాన్ని మరోసారి గుర్తుచేసుకున్నారు."

37 ఏళ్లుగా చెక్కుచెదరని ఆత్మీయ బంధం..

ప్రతి ఏడాది దసరా మరుసటి రోజు అసలైన "పండుగ" వీరికి.

ఘనంగా బాల్య మిత్రుల 'హాలాయ్ బలాయ్'!

చిన్ననాటి జ్ఞాపకాల నెమరువేత.. కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ.. సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా పూర్వ విద్యార్థులు

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:

పాఠశాల ప్రాంగణంలో కలుసుకున్న మిత్రులంతా పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. తరగతి గదుల్లో చేసిన అల్లరి, ఉపాధ్యాయులతో గడిపిన రోజులు, పాఠశాల జీవితంలోని మధురానుభూతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఏళ్ల తర్వాత కలుసుకున్నా తమ మధ్య స్నేహం, ఆప్యాయత ఏమాత్రం తగ్గలేదని ఈ సమ్మేళనం మరోసారి చాటిచెప్పింది.

కష్టసుఖాల్లో తోడుగా.. ఆపన్నులకు అండగా!

ఈ మిత్రబృందం ప్రత్యేకత కేవలం ఏటా కలుసుకోవడమే కాదు.. ఒకరికొకరు అండగా నిలవడం కూడా. స్నేహితుల్లో ఎవరికైనా వ్యక్తిగతంగా సమస్యలు ఎదురైతే అందరూ కలిసి చర్చించి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఎవరైనా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటే, మిత్రులంతా తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు .అంతేకాకుండా, మిత్రుల పిల్లల వివాహ వేడుకలకు అందరూ హాజరవుతూ కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి ఉంటున్నారు. స్నేహబంధాన్ని సామాజిక సేవతో ముడిపెడుతూ పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.



ఏటా దసరా మరుసటి రోజు ఆత్మీయ సమ్మేళనం

ప్రతి సంవత్సరం దసరా మరుసటి రోజు ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకోవడం తమ ఆనవాయితీగా మార్చుకున్నామని మిత్రులు తెలిపారు. ఈ ఏడాది కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఉత్సాహంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సమ్మేళనంలో మొత్తం 37 మంది బాల్య మిత్రులు పాల్గొన్నారు.

ఈ ఆత్మీయ సమ్మేళనానికి అధ్యక్షులుగా యంసాని రవీందర్, ప్రధాన కార్యదర్శిగా చింతల గంగాదాస్, మిత్ర సమన్వయకర్తగా వారణాసి మల్లికార్జున్ వ్యవహరించారు.